

# హంతకుడు

ఈరంకి సీతారామ ప్రసాద్

**రాత్రి 12 గంటలు. జులై నెలలో 15వ తారీఖు వచ్చింది. లారీకి పవర్‌ఫుల్ హెడ్లు వున్నా దారి సరిగ్గా కనిపించనియ్యకుండా ఆకాశం చిల్లి పడిందా అన్నట్లుగా ఏకధారగా వర్షం. ఒకటే చలి.**

లారీ కేబిన్‌లో ప్రయాణిస్తున్న పుండరీకాక్షుడికి నిద్రకు కళ్ళు కూరుకుపోతున్నా లారీలోని ఖాళీ గ్యాస్ సిలిండర్ల మోత నిద్రపోవడానికి అవకాశం ఇవ్వడం లేదు. అతనికి ఎంత చిర కుగా వున్నా మెదడు చురుకుగానే పనిచేస్తోంది. అది అతనికి ఎంతో అవసరం కూడా. అతను చేయబోయే మహత్తర కార్యానికి మైండ్ కంట్రోల్‌లో వుండాలి. లేకపోతే పొరపాట్లు జరిగే ప్రమాదం ఉంది. అవే అతనిని పట్టిచ్చే రుజువులు అవుతాయి. అందుకనే ముందునుంచీ అతను చాలా జాగ్రత్తలు తీసుకొంటున్నాడు. అందులో భాగంగానే హైద్రాబాద్ నుంచి రైలులో బయలుదేరి ఖమ్మంలో దిగి అక్కడ నుంచి విజయవాడ వరకు బస్‌లో వచ్చి అక్కడ ఈ లారీ పట్టుకొని రావులపాలెం వెళ్తున్నాడు. కానీ అతను చేయాల్సిన పని ధవళేశ్వరంలో.

''సార్ మీది రావులపాలెమా?'' క్లీనర్ ప్రశ్న.

''కాదయ్యా! అక్కడ వెంకటేశ్వరస్వామి గుళ్ళో ఈ తెల్లవారుజామున మా బంధువుల పెళ్ళి. ఆ పెళ్ళికి వెళ్తున్నాను'' ఆ క్షణాన పుండరీకాక్షునికి తెలియదు తను పప్పులో కాలు పెట్టానని.

''ఏదో మంచి గిఫ్టే తీసుకువెళ్తున్నట్లున్నారే'' క్లీనర్, పుండరీకాక్షుని చేతి సంచిలో గిఫ్ట్ పేక్‌తో కనిపిస్తున్న బాక్స్‌ను చూసి అడిగాడు.


అయినా అందరూ చూడాలనే పుండరీకాక్షుని ఆలోచన.

''బాగుంది పెళ్ళికి వెళ్తూ శ్రీనివాసమూర్తిని వట్టి చేతులతో వెళ్ళమంటావుటయ్యా''.

''శ్రీనివాసమూర్తా? ఆయన ఎవరు?''

''నేనేనయ్యా'' అంటూ పుండరీకాక్షుడు బిగ్గరగా నవ్వుతూ భలేగా చెప్పాను అని అనుకున్నాడు. అతని మనస్సు ఆనందంతో ఉరకలు వేస్తోంది. ఒక్కసారి అతను తన వేషం చూసుకొన్నాడు. అతను ఆరడుగుల మనిషి. జుత్తు వెనక్కి దువ్వుకున్నాడు. ఖద్దరు లాల్చీ, పైజమా, ఆకుచెప్పులు, భుజాన వేళ్ళాడుతున్న సంచీ, కళ్ళకు జోడు, ఒక సూట్‌కేస్ - ఇవన్నీ అతను చేయబోయే పనికి పొంతన లేనివి. అదే అత[illegible] కావలసినది. ఇదే, సినిమాలో అయితే పనికి లాంగ్‌కోట్, ఫెల్ట్ హేట్, మెడలో నల్లని మఫ్లర్, నల్ల కళ్ళజోడు, నోట్లో పైపు, కాళ్ళకు గమ్ బూట్స్...

''నావంటి మేధావి ఎవరినైనా, ము[illegible]ంగా పోలీసులను బురిడీ కొట్టించడానికి ఈ వేషమే కరెక్టు'' అని




అతను అనుకున్నాడు.

వర్షం వెలిసింది. రావులపాలెం దగ్గర పడింది. ఊరు దీపాలు కనిపిస్తున్నాయి.

''డ్రయివర్ బాబూ! బండి ఆపు.... నేను దిగాలి''

''ఇంకా ఊరు రాలేదు సార్!'' డ్రయివర్.

''ఫరవాలేదు. నేను దిగాల్సిందిక్కడే'' పుండరీకాక్షుడు అన్నాడు. లారీ ఆగింది. పుండరీకాక్షుడు దిగి డ్రయివర్‌కు డబ్బిచ్చాడు.

''రైట్! రైట్!''

నేషనల్ హైవే మీద అతనిని ఒంటరిగా వదిలి పెట్టి చీకట్లోకి లారీ దూసుకుపోయింది. దూరమవుతున్న ఎర్రని లైట్లను చూస్తూ అతను అక్కడే నిలబడ్డాడు.

''అక్కడ లారీలో –

''గురూ! పంతులు నిజం చెప్పాడంటావా?'' క్లీనర్ ప్రశ్న.

''ఏ పంతులు?'' డ్రయివర్ తిరుగుప్రశ్న.

''ఇప్పుడు మన బండి దిగాడే... ఆయన''.

''ఆయన పంతులులాగ కనబడలేదురా''

''నువ్వే కరెక్టేమోలే... లేకపోతే శూన్య మాసంలో పెళ్ళేమిటి?''

''ఇది శూన్యమాసమా?'' నీకెట్టా తెలుసు.

''మా చెల్లెలు పెళ్ళికి లగ్గాలు పెట్టమని శాస్త్రిగారిని అడిగితే తెలిసిందిలే! ఆషాఢమాసంలో ఎవరైనా పెళ్ళిళ్ళు చేస్తారా?''

''అవునురోయ్! మరి అంత బిల్డప్ ఇచ్చాడేంటి?''

''నాకు అనుమానంగానే వుంది గురువా! ఆయనేదో డ్రామా ఆడుతున్నాడు''.

''ఇంతకీ నీ అనుమానం ఏంటిరా?''

''ఆయన మన బండి ఎక్కిన దగ్గరనుంచి చూస్తున్నాను.

''ఆ మాటలు ... ఆ దొంగచూపులు.. ఆ వేషం.. బుజాన సంచీ... రాజీవ్‌గాంధిని చంపించిన శివరాసన్‌గాడిలా లేడూ?''

''ఆయన ఎట్టా వుంటే మనకెందుకురా?'' డ్రైవర్ నిర్లిప్తత.

''అలా అనకు గురూ! మనం కొంత దేశసేవ చేయాలి''.

''జన్మభూమిలాగా'' డ్రయివర్ నవ్వు.

''జన్మభూమిలో మొక్కలు పాతడానికి గోతులు తీస్తారు. వాడు ఎవరికీ గోతులు తీయకుండా మనం అడ్డేయాలి''.

''ఏం చేద్దాం?'' డ్రయివర్ ప్రశ్న.

''నువ్వు బండి ఆపు''.

బండి ఆగింది. క్లీనర్ కిందకి దూకి ఎదురుగా వున్న పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లోకి వెళ్ళాడు.

''హలో రావులపాలెం పోలీస్ స్టేషనా?''

''అవును మీకేం కావాలి? మీ పేరు'' అవతల నుంచి ప్రశ్నలు.

''నేనెవరైతే నీకెందుకయ్యా! పోనీ ఆకాశరామన్న అనుకో. కానీ నేను చెప్పేది జాగ్రత్తగా విను. ఇప్పుడే ఒక ఆసామి విజయవాడ నుంచి లారీలో రావులపాలెం వచ్చాడు. ఖద్దరు లాల్చీ, పైజమా, కళ్ళజోడు, ఆకుచెప్పులు, బుజాన వేళ్ళాడే సంచీ, అందులో అట్టపెట్టె, చేతిలో సూట్‌కేస్... రావులపాలెం రాకముందే లారీ దిగాడు. వాడు ఏదో ఘోరం చేసేవాడిలా కనిపిస్తున్నాడు... ముందు వాడిని వెంటాడండి''.

''ఇవన్నీ ఫోన్లో చెప్పడం కాదు. స్టేషన్‌కు వచ్చి రిపోర్టు వ్రాసి ఇవ్వు'' అవతల నుంచి రైటర్ సలహా.

''అది కుదిరేపని కాదులే!... చెప్పడం నా బాధ్యత కాబట్టి చెప్పాను. ఇక ఏం చేసుకుంటావో నీ ఇష్టం''. క్లీనర్ ఫోన్ పెట్టేసి డబ్బులు ఇచ్చి విసురుగా బయటకు నడిచాడు. 'తాంబూలాలిచ్చేశాను తన్నుకు చావండి' అన్న కన్యాశుల్కం అగ్నిహోత్రావధాన్లులాగ.

ఫోన్లో ఎవరేమి మాట్లాడుకున్నా వినడమే హాబీగా గల బూత్ అటెండర్ ఎందుకైనా మంచిదని లారీ నెంబర్ నోట్ చేశాడు. ఇది గమనించని లారీ క్లీనర్ అగ్గిబరాటాలో రామారావు లాగ ఎగిరి లారీ ఎక్కేశాడు. లారీ కదిలింది.

అక్కడ పోలీస్టేషన్లో –

రైటర్ వీరాస్వామి చిందులు తొక్కుతున్నాడు.

''ఛీ! ఎదవ, ఎదవన్నర ఎదవ. పేరు చెప్పడానికే భయపడే ఎదవలు కూడా కంప్లెయింట్లు ఇచ్చెయ్యడమే. ఇలాంటి అడ్డమైన వాటికి అటెండ్ అయితే ఇక పని చేసినట్లే''

ఆ క్షణాన పూర్ వీరాస్వామికి తెలియదు – ఇదే పెద్ద మిస్టరీగా మారబోతోందని... రెండుమూడు రోజుల్లో ఆ భారం పోలీస్ స్టేషన్ మీదే పడబోతోందని.

ఇక్కడ నేషనల్ హైవేపై –

లారీ కనుమరుగయింది. ఇక చకచకా రంగంలోకి దిగాలి అనుకున్నాడు పుండరీకాక్షుడు. ఊళ్ళోంచి వస్తున్న గుడ్డి దీపాల వెలుగులో అతను దుస్తులు మార్చుకున్నాడు. ఫుల్ పేంట్, ఫుల్ హేండ్స్ షర్ట్ ధరించాడు. చొక్కా పేంటులోనికి దోపుకున్నాడు. కళ్ళజోడు తీశాడు. బుజానికి వున్న సంచీని సూట్‌కేస్‌లో పెట్టేశాడు. కాళ్ళకు బూట్లు తొడిగాడు. అతను తనని ఎవరూ గమనించట్లేదని రూఢి చేసుకుని చెట్టుచాటు నుంచి వచ్చాడు. అయితే ఒక పొద వెనుక ప్రకృతి పిలుపునకు స్పందించడానికి వచ్చిన ఒక రిక్షావాడు ఇదంతా నోరు తెరిచి ఆశ్చర్యంగా గమనించడం పుండరీకాక్షునికి తెలియకపోవడం అతని ఖర్మ.

అతను రావులపాలెం ఊళ్ళోకి వెళ్ళాడు. ఎదురుగా 'శ్రీలక్ష్మి లాడ్జింగ్' లోనికి వెళ్ళాడు.

''రూమ్ కావాలి''

''పేరు, అడ్రస్ రాయండి సార్'' రిజిష్టర్ ముందుకు తోశాడు రిసెప్షనిస్ట్. పుండరీకాక్షుడు సూట్‌కేస్ తెరిచి ఎర్రని చుక్క గుర్తుగల విజిటింగ్ కార్డు బయటకు తీశాడు. సూట్‌కేస్‌లో ఇంకా కొన్ని విజిటింగ్ కార్డులు వేరువేరు పేర్లు, చిరునామాలతో వున్నాయి.

కె. శ్రీరామచంద్రుడు, మెడికల్ రిప్రజెంటేటివ్, ఏకశిలా ఫార్మాస్యూటికల్స్, వరంగల్ అని వ్రాసి వున్న విజిటింగ్ కార్డు రిసెప్షనిస్ట్‌కు ఇచ్చి, రిజిష్టర్‌లో పేరు, చిరునామా రాశాడు.

''ఏకశిలా ఫార్మాస్యూటికల్స్'' అని బిగరగా అంటూ గోడకు వున్న రూమ్ బోర్డులోని నెం.501కి చేరింది.

''ఏకశిలా ఫార్మాస్యూటికల్స్ – ఆ పేరు గల కంపెనీ ఏదీ లేదే'' అనుకున్నాడు – అప్పుడే బయట ఎక్కడో మందుకొట్టి రూమ్ కీస్‌కోసం వచ్చిన ఖాజీపేటకు చెందిన మెడికల్ రిప్రజెంటేటివ్ అబ్దుల్ ఖాదర్.

రూమ్‌లోనికి వెళ్ళాక శుభ్రంగా తలస్నానం చేసి, రాజమండ్రికి దగ్గరగా వున్న ధవళేశ్వరంలోని ఒక నెంబర్‌కు ఫోన్ చేశాడు పుండరీకాక్షుడు. అవతల నుంచి ''హలో''

''నేను... శ్రీరామచంద్రుడిని''

''వచ్చావా?'' అవతల నుంచి

''ఇప్పుడే''

''ఎక్కడి నుంచి మాట్లాడుతున్నావు?''

''అది చెప్పను. మన ప్రాజెక్టు గురించి ఫోన్‌లో మాట్లాడవద్దు. రేపు సాయంత్రం నేను అక్కడకు వస్తాను.''

“వద్దు. రేపు ఉదయమే రా! సాయంత్రం నేను ఊరికి వెళ్తున్నాను.”

“సరే! ఉదయం పది గంటలకు వస్తాను” పుండరీకాక్షుడు అన్నాడు.

“డైరెక్టుగా ఇంటికా?”

“ఇంటికి రాను. బస్‌స్టాండ్‌లో ఎవరూ లేని బెంచ్‌మీద కూర్చో... అక్కడే మాట్లాడుకుందాం.. ప్రయాణికుల్లాగ”

“సరే” అవతలి నుంచి.

పుండరీకాక్షుడు ఫోన్ కట్టేశాడు. తనను నమ్మి ఇంత పెద్ద పనిని అప్పగించిన బాల్య స్నేహితుడు రామ్మూర్తికి గొప్ప ఉపకారం చేయబోతున్నాననే భావంతో నిద్రలోకి జారుకున్నాడు పుండరీకాక్షుడు. అదే సమయంలో –

ధవళేశ్వరం ఊరు చివర కోటవంటి పాత బంగళాలో మంచంమీద దొర్లుతున్న రామ్మూర్తికి ఆలోచనలతో నిద్రపట్టడం లేదు. అతని ఆలోచనలు ఇలా సాగుతున్నాయి. రేపు రాత్రితో తన దరిద్రం వదిలిపోతుది. శ్రీరామచంద్రుని అవతారంలో వచ్చిన పుండరీకాక్షుడు, తను అప్పగించిన పని తప్పక పూర్తిచేస్తాడు. తను ముప్పై సంవత్సరాలుగా “మామయ్యా!” అని పిలిచే సూర్యనారాయణరాజు జీవాత్మ పరమాత్మతో రేపు రాత్రికి అనుసంధానమైపోతుంది. ఈ శాస్తి ముసలాడికి జరగాల్సిందే. లేకపోతే ఈ ముసలాడు పెట్టే ఆంక్షలు, బాధలు భరించలేక కట్టుకొన్న పెళ్ళాం, కన్న కొడుకులు వీడిని వదిలేసి, వీడిని, వీడి లక్షల ఆస్తిని అసహ్యించుకొని వీడిని వంటరిగా వదిలిపోయినా, దూరపు చుట్టం అని దగ్గరకు చేరిన తను ఇన్ని సంవత్సరాలుగా నౌకరు, గుమస్తా, మేనేజరు, వాడిబొందా వాడి శ్రాద్ధం అన్నీ తనే అయి గొడ్డుచాకిరీ చేస్తుంటే ఆస్తిలో పాతిక లక్షల వాటా మాత్రమే నాపేరు మీద రాసి మిగిలినదంతా జీవకారుణ్య సంఘాలకు, అనాథ బాలల సేవా సదనాలకు చెందాలని విల్లు వ్రాస్తాడా? పోనీ ఇచ్చినదాంతోనే తృప్తిపడదామంటే ఈ తిక్కముండాకొడుకు మళ్ళీ విల్లు మార్చి మొత్తం ఆస్తిలో పాతికవేలు మాత్రమే నాకు చెందాలని, మిగిలిన కోటీ ముప్పై లక్షల ఆస్తి ధర్మకార్యాలకు చెందేటట్లుగా వ్రాయమని ప్లీడరుతో రహస్యంగా చెప్పడం తను వినలేదనుకున్నాడు కాబోలు. ఇక వీడిని బతకనీయకూడదు. విల్లు మార్చేలోపలే ముసలాడిని లేపేస్తేనే పాతిక లక్షలు తనకు దక్కుతాయి. లేకపోతే తనకు మిగిలేది చిప్పే. ఇందులో డైరెక్టుగా తను వేలు పెట్టకూడదని ఎవరిచేత ఈ పని చేయించాలి? అని వెతుకుతుంటే, ఒకరోజు హైదరాబాద్‌లో ఇరానీ రెస్టారెంట్‌లో టీ తాగుతుంటే అదృష్టంకొద్దీ బాల్య స్నేహితుడు పుండరీకాక్షుడు దొరికాడు. వాడు చంచల్‌గూడా జైలు సమీపంలో ప్రయివేట్ డిటెక్టివ్ ఏజెన్సీ అని బోర్డు పెట్టుకుని బేరాలు లేక ఈగలు తోలుకుంటూ ఒక పూట తింటే ఒక పూట పస్తుంటూ, డిటెక్టివ్ నవలలు తెగ చదువుతూ, రోడ్లపై తళతళ మెరిసే ఎస్టీమ్ కార్లూ, టాటా సుమోలపై తిరుగుతున్న డబ్బున్న వారిపై కసి పెంచుకోవడం తనకు కలిసివచ్చింది. బల్ల వెనుక కూర్చునే ఉద్యోగం కోసం కలలుకన్న పుండరీకాక్షుడు తనదొక పెద్ద క్రిమినల్ బ్రెయిన్ అని వాడే చెప్పుకొన్నాడు. మామయ్యను లేపేసే కాంట్రాక్ట్ వాడికే అప్పగించాను. యాభైవేలు అడ్వాన్స్‌గా ఇచ్చి, కాంట్రాక్ట్ మొత్తం లక్షన్నర అంటే ఒక పిచ్చికేక వేసి కళ్ళు తిరిగి పడిపోవడం తను మరిచిపోలేడు. ఈ హత్యవలన పోలీసులకు తనమీద అనుమానం చస్తే రాదు. దీనికి కారణాలు:

ఒకటి: ఈ హత్య జరిగే సమయంలో తను కాకినాడలో పటిష్టమైన ఎలిబీతో వుంటాడు.

రెండు: ఇంట్లో వున్న నగలు తను మాయం చేస్తాడు కాబట్టి, హత్యకు గల మోటివ్ నగల దోపిడీ అనుకొంటారు.

మూడు: ఇప్పటికే విల్లులో పాతిక లక్షలు తన పేరుమీద వున్నాయి కాబట్టి.


నాలుగు: ముసలాడి స్వార్జితమయిన ఆస్తిలో చిల్లిగవ్వయినా తమకు దక్కలేదనే అక్కసు ముసలాడిపై ఆయన భార్య, కొడుకులకు వుంటుంది. అనుమానితుల జాబితాలో వాళ్ళు వుంటారు.

రామ్మూర్తి ఆలోచనలు ఇలా సాగుతుండగా భళ్ళున తెల్లవారింది.

అయితే, రామ్మూర్తికి పుండరకాక్షుని గురించి తెలియని వాస్తవాలు కొన్ని వున్నాయి. పువ్వు పుట్టగానే పరిమళించును అన్నట్లుగా పుండరీకాక్షుడు బాల్యం నుంచే తన చోరకళా నైపుణ్యం ప్రదర్శించేవాడు. ఇంతై వటుడింతై అని పోతనగారు చెప్పినట్లు వాడి వయస్సుతోపాటు వాడి చోరకళా నైపుణ్యం పెరిగింది. కొంతకాలం జైలులో వున్నాడు. ఆకాలంలోనే 2 మహత్తర గ్రంథాలు వ్రాశాడు.

అవి – ఒకటి: 'నేరస్తులకు చిట్కాలు'. ఆ చిట్కాలలో మచ్చుకు రెండు. 1) ఆకాశరామన్న ఉత్తరం వ్రాసేవాడు లెటర్‌హెడ్ మీద వ్రాయరాదు. 2) ఆకాశరామన్న ఉత్తరానికి జవాబుకోసం స్వంత చిరునామా గల కవరు జతచేయరాదు.


రెండు: 'ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్‌లు సవా



## కోట్లు తిరస్కరించిన ఐశ్వర్య

ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా. ఐశ్వర్యారాయ్ తన ధైర్యాన్ని. తన వృత్తిపట్ల అంకితభావాన్ని కోల్పోలేదు. సల్మాన్‌ఖాన్ గొడవలో తీవ్రమైన డిప్రెషన్‌కి ఆమె గురైంది. అయినా తొందరగానే కోలుకుంది. ఈరోజు ఐశ్వర్య పేరు ప్రపంచమంతటా వినిపిస్తోంది. బ్రాడ్‌పిట్ నిర్మించిన 'ట్రాయ్' సినిమాలో హీరోయిన్ పాత్రను ఐశ్వర్యకి ఆఫర్ చేశారు. రెమ్యునరేషన్ ఎంతంటే గతంలో ఏ ఆసియా నటుడుకాని. నటి కాని తీసుకోనంత. కొన్ని కోట్ల రూపాయలను ఐశ్వర్య వదులుకుంది. దీనికి కారణం ట్రాయ్‌లో కొన్ని నగ్న దృశ్యాల్లో నటించాల్సిరావడమే. 'డబ్బుకోసం ఆత్మగౌరవాన్ని వదులుకోవడం నాకిష్టం లేదు. ప్రపంచమంతటా కూడా ఈ బట్టలు లేని అమ్మాయి ఫలానా ఇండియన్ అని నా దేశం గురించి చెప్పుకోవడం అంతకన్నా ఇష్టం లేదు' అంది ఐస్.

## కాపాడే దేవత



**ఒ**కాయన హడావుడిగా రోడ్డు దాటబోతూ బస్సుక్రింద పడబోయాడు. అప్పుడొక అదృశ్యశక్తి అతన్ని ఫుట్‌పాత్ మీదికి లాగి రక్షించింది. ఆ శక్తిని భక్తితో ఆ పెద్దమనిషి నమస్కరించి తన దారిన తను పోయాడు. మరుసటి రోజు ఒక ఆటోవచ్చి ఈ పెద్దమనిషిని ఢీకొనబోతే అదే శక్తి వచ్చి చక్రం అడ్డేసింది.

పెద్దమనిషి అరమోడ్పు కన్నులతో ''ఎవర్నువ్వు'' నా మీద ఇంత దయ కలగడానికి కారణమేంటి?'' అని అడిగాడు.

''నేను నీ వెన్నంటే వుంటూ కాపాడే దేవతను. ప్రమాదాలను నీ దరిచేరనీయను.''

''మరి నా పెళ్లప్పుడు ఏమైపోయావ్'' అంటూ పెద్దమనిషి ఆ శక్తిని నిలదీసాడు.

లక్ష - తప్పించుకొనే మార్గాలు కోటిన్నర''.

పుండరీకాక్షుని గురించిన వాస్తవాలు రామ్మూర్తికి తెలిస్తే ఈ కాంట్రాక్ట్ అతనికి ఇచ్చేవాడు కాదేమో! ఎవరి ఖర్మకు ఎవరు కర్తలు?

జులై 16, ఉదయం 10.41 గం.

ధవళేశ్వరం బస్‌స్టాండ్‌లో ప్రయాణీకులకు దూరంగా బెంచ్‌పై శ్రీరామచంద్రుడు ఉరఫ్ పుండరీకాక్షుడు, అతని ప్రక్కన రామ్మూర్తి.

''ఈ రాత్రికే పని పూర్తికావాలి'' రామ్మూర్తి ఆదేశం.

''మరి నువ్వు ఊరికి వెళ్తానన్నావు'' పుండరీకాక్షుని సందేహం.

''నేను ఇక్కడ లేనప్పుడే పని జరిగిపోవాలి... ఎలా చేస్తావు?''

''నీకు కావలసింది ముసలాడిని లేపెయ్యడం... చేసే పద్ధతి నీకనవసరం'' కటువుగానే చెప్పాడు పుండరీకాక్షుడు.

కాబోయే హంతకులకు ఆమాత్రం కాఠిన్యం అవసరం అని అతనికి తెలుసు.

''సరే ఆసామీ ఫోటో కావాలా?'' రామ్మూర్తి అన్నాడు.

''వద్దు. చీకట్లో ముసలాడి ముఖం దగ్గరగా ఫోటో పెట్టి పోలికలు చూసుకోవాలా?'' వికటంగా నవ్వాడు పుండరీకాక్షుడు. ఇలాంటి నవ్వు కూడా 'అమెచ్యూర్ హంతకులకు' అవసరమే.

''మరి ఎలా?'' రామ్మూర్తి సందేహం.

''ముసలాడు ఏ గదిలో నిద్రపోతాడో అది చెప్పు చాలు. ఆ గదిలో ఇంకా ఎవరైనా వుంటారా?''

''ఆయన గది బిల్డింగ్ మొదటి అంతస్తులో ఎడమవైపున రెండో గది. ఆయన తన గదిలో ఎవరినీ ఉండనియ్యడు''.

''అది చాలు. మరి నౌకర్లు''.

''ఒక ఆడమనిషి వుంది, వండిపెట్టడానికి. రాజయ్య అని ఒక మగ నౌకరు వున్నాడు.

''మరి కుక్కలు వున్నాయా?''

''లేవు. ఆయనకు కుక్కలంటే అసహ్యం''. కుక్కలకు కూడా ఆయనంటే అసహ్యమే - కసిగా మనసులోనే అనుకున్నాడు రామ్మూర్తి.

''ఇంకా చెప్పేదేమైనా వుందా?''

''ఒక్కటే!... రాజయ్య. ఈ రాజయ్య ముసలాడికి కుడిభుజం. వాడికి స్వామిభక్తి ఎక్కువ. ఆయన మీద ఈగ వాలనివ్వడు. వాడి విషయంలో జాగ్రత్త'' చెప్పాడు రామ్మూర్తి.

పాపం రామ్మూర్తి! రాజయ్య విషయంలో తనే ఎక్కువ జాగ్రత్తపడాలని ఆ క్షణాన అతనికి తెలియదు.

చుట్టలు కొనుక్కోవడానికి వచ్చిన ఓ ఆసామీ వాళ్ళిద్దరి మాటలు పూర్తిగా విన్నాడని, వాడి కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయని పిడికిలి బిగుసుకుందని ఆ బాల్యమిత్రులకు తెలియకపోవడం నిజంగా వాళ్ళ దౌర్భాగ్యమే! తెలిసుంటే వారి భవిష్యత్ ఇంకోవిధంగా వుండేది. అన్నట్లు ఆ ఆసామి పేరు రాజయ్య!

* * *

జులై 19.

పుండరీకాక్షుడు హైదరాబాద్ చేరుకొని రెండు రోజులయింది. ధవళేశ్వరంలో అతని పని గ్రాండ్ సక్సెస్. ముసలాడి తల మీద బండరాయి పడేసి ఒకే దెబ్బతో చంపేశాడు... ''అవునుగాని ఇవ్వాల్సిన మిగిలిన సొమ్ము గురించి రామ్మూర్తి ఏం చేస్తున్నట్లు? కొంపదీసి ఎగ్గొడతాడా?..'' ఇలా వున్నాయి అతని ఆలోచనలు.

* * *

జులై 20.

పుండరీకాక్షుడు న్యూస్ పేపర్ చదువుతున్నాడు.

''వార్తలందు జగము వర్తిల్లుచున్నది''.

జగము వర్ధిల్లిందో లేదో పుండరీకాక్షునికి తెలియదు గాని అతనిని మాత్రం రక్షించింది.

''ధవళేశ్వరంలో దారుణ హత్యాప్రయత్నం - రామ్మూర్తి అనే వ్యక్తి గాఢనిద్రలో వుండగా బండరాయితో తల మీద కొట్టి హత్యచేయబోయిన గుర్తు తెలియని వ్యక్తి. డాక్టర్ల విశ్వప్రయత్నం వలన చావుతప్పి కన్ను పోగొట్టుకున్న రామ్మూర్తి. నేరస్తుడు హైదరాబాద్‌కు చెందిన కిరాయి హంతకుడుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నేరస్తుని ఆచూకికై హైదరాబాద్ బయలుదేరిన రావులపాలెం, ధవళేశ్వరం పోలీసులు. ఇంటి యజమాని సూర్యనారాయణరాజు, నౌకరు రాజయ్యలు పోలీసు వారికి పూర్తిగా సహకరిస్తున్నారు...''

పుండరీకాక్షుడు ఇక చదవలేకపోయాడు. గుండెల్లో దడ, కాళ్ళల్లో వణుకు మొదలయ్యింది. ఒక్కటే ఆలోచన - వెంటనే ఇక్కడనుంచి పారిపోవాలి... పరిగెత్తుకుంటూ వెళ్ళి కదులుతున్న రైలు ఎక్కేశాడు.

* * *

అక్టోబర్ 4

కొట్టాయం (కేరళ) - మహాత్మాగాంధీ ఆటో గేరేజ్. ఇప్పుడు పుండరీకాక్షుడి కొత్త అవతారం... ఆటోమోబైల్ గేరేజ్‌లో హెల్పర్‌లకు హెల్పరు. అంటే టీలు తీసుకురావడం, గేరేజి ఊడ్చడం. ఏ పని చేస్తున్నా అతని ఆలోచన మాత్రం ఒక్కటే - అది ఎలా జరిగింది? అతని ప్రశ్నకు జవాబు రాజయ్య వద్ద మాత్రమే వున్నదని అతనికి తెలియదు - ఆ సాయంత్రం కాకినాడకు బయలుదేరిన రామ్మూర్తిని స్పృహ తప్పించి ముసలాడి గదిలో ఆ రాత్రి పడుకోబెట్టినవాడు రాజయ్యేనని.

హఠాత్తుగా బూట్ల చప్పుడు. అతను వెనక్కి తిరిగి చూశాడు. అతనికి ఒక్కటి మాత్రం తెలిసింది. తనని వెదుక్కొంటూ ఆంధ్రా పోలీసులు గేరేజ్‌లోకి వచ్చారని. వెంటనే అతను గేరేజ్ వెనుక గుమ్మం నుంచి బయటకు పరుగుతీసి ఆ కంగారులో ఎదురుగా నిర్మాణంలో వున్న పది అంతస్తుల అపార్ట్‌మెంట్ మెట్లు ఎక్కేసి బిల్డింగ్ పైకి చేరుకున్నాడు.

తనని ఛేజ్ చేస్తూ పోలీసులు అపార్ట్‌మెంట్ మెట్లు ఎక్కడం అతను గమనించాడు. పోలీసుల నుంచి తప్పించుకోవాలంటే క్రిందకి దిగడమే మార్గం. ఎలా తప్పించుకోవాలా? అని పరిసరాలను గమనించి, తాపీ పనివారు నిర్మించుకొన్న సరుగుడు కర్రలతో కట్టిన నిచ్చెన దిగడం మొదలెట్టాడు. అక్కడే పొరపాటు జరిగింది. అతను కాలు జారి అంత ఎత్తుమీద నుంచి క్రిందకు పడ్డాడు. వెంటనే అతనికి స్పృహ తప్పింది. ఎవరో ముఖం మీద నీళ్ళు చల్లారు. అతను స్పృహలోకి వచ్చి మెల్లగా కళ్ళు తెరిచాడు. ఎదురుగా బండరాయి. అదృష్టం - తను ఆ బండరాయి మీద పడలేదు. అతను తలతిప్పి చూశాడు. తన ముఖంమీద వేళ్ళాడుతున్న సంకెళ్ళు కనిపించాయి.

★